# చల్లారిన సంసారం


"గోపీ! సాయంకాలానికి రావి అమ్మకు రాక పోయినట్లయితే మీ చర్మం ఒలిచేస్తా! తెలిసిందా జాగ్రత్త!" అని ద్రుపద తన బిడ్డలిద్దరి నెత్తిమీద చెగోడీల జంగిడీలనుంచి అధికారివలె ఆజ్ఞాపించింది. గోపీ సంసారాన్ని తల్లి ద్రుపదే నడుపుతోంది. రోజూ ఊళ్ళోనే అమ్మకాన్ని జీవిస్తున్నారు. కాని ఆవాళ పొరుగూరు వెళ్ళితే ఎక్కువ అమ్ముడుపోతవని ద్రుపద ఎక్కువగా వండి పంపుతోంది. గోపీ చందూ లిద్దరూ చిక్కి మొహాలతో బయలుదేరారు. ద్రుపద లోపలికి వెళ్ళి, గోపీ చంద్రులిద్దరూ పోయే బాటకేసి చూచి "గోపీ! ఎక్కడన్నా గోలీకాయలు ఆడుతూ మర్చిపోయేరుసుమా! జాగ్రత్త" అని హెచ్చరించి లోనికి వెళ్ళిపోయింది. గోపీ చంద్రులిద్దరూ "కొండపాలెం" నుంచి "వేటపాలెం" వెళ్ళాలి. ఐదు మైళ్ళదూరం; మధ్య అంతా మైదానం. చెట్టుగాని చెరువుగాని లేదు దోవలో. వేసవికాలమొస్తే గ్రామస్థులు "వేటపాలెం" వెళ్ళరు. గోపీ, చందు లిద్దరూ పదకొండు గంటలవేళలో ఆ మైదానం దాటాలి: చందు "అన్నాయ్! మనం వచ్చేప్పుడు కాసిని గంజినీళ్ళయినా త్రాగలేదు. కాళ్ళు కాలుతున్నాయి. ఆకలిగా ఉంది. నేను రాలేనని" ఏడుస్తున్నాడు. అమ్మ గంజన్నా యివ్వకుండా తిట్టిపంపింకేం? అన్నాయ్" అని అన్నాడు.

"చందూ? అమ్మ చాలా మంచిది. ఎప్పుడూ మన బాగునే; మన ఆరోగ్యాన్నే కోరుతుంది. మనం సుఖంగా ఉండడమే అమ్మకు కావల్సింది. తొందరగా వస్తామని అప్పుడు పెడదామనుకుంది లేరా!" అని తమ్ముణ్ణి తీసుకొని మైదానం దాటాలి. సమయం మించిపోతోంది ఎట్లాగా అని ఆలోచిస్తున్నాడు. చగోడీ తింటే? కానీ తక్కువౌతుంది. అమ్మ నిలబెట్టి అడుగుతుంది. సమాధానం ఏం చెప్పాలో అర్థం కావటం లేదు. ఎలాగైనా సమర్థించుకొందామని "పోనీ చందూ? చగోడీ అన్నా తిను! ఆకలౌతోంటే!" అని నాలుగు చగోడీలు తమ్ముడి చేతిలో పెట్టాడు. చందు తిన్నతర్వాత జంగిడీల నెత్తినపేసుకొని బయలుదేరారు. ఒంటిగంటకు వేటపాలెం వాడిన ముఖాలతో చేరుకొన్నారు.

... ... ...

ద్రుపద మధ్యాహ్నంవరకూ తన బిడ్డల రాక కెదురుచూసింది. ఇంకా కొంతసేపటికి వస్తారని నిశ్చయించుకొని నిద్రపోయింది. నిద్రలో గోపీ, చందులిద్దరూ ఒంటుగా ఆ ఇసుక మైదానంలో నడవలేక కాళ్లీడ్చుకొంటూ నీడ, నీరు లేని ఆ మైదానంలో ఏడుస్తున్నట్లు కలగని త్రుళ్ళిపడి లేచింది. బాధతో ఎంతో జ్వరంతో లేవలేక పోయినా తప్పనిసరి గాబట్టి లేచి వండి బిడ్డలిద్దర్నీ పంపింది. ఆకలిగా ఉందని గంజి త్రాగటానికి లేచింది. గంజిచూస్తే చాలా ఉంది. కొడుకులకు ఇవ్వకుండా కోపగించి పంపినందుకు విచారంతో త్రాగలేక మంచమ్మీద పడిపోయింది. బాధతో మూల్గుతోంది. జ్వరం క్షణక్షణానికి హెచ్చుతున్నట్టుంది. ఆకలికి ఆగలేక గంజి త్రాగేందుకు టెంకాయచిప్పలో పోసుకొని చేతులతో పట్టుకొంది. గాని ఆకలిబాధతో చేతులు వణికి ఉన్న గంజి కాస్త పోయింది. కొడుకులకని ఉంచిన అన్నపుకుండకేసి చూచింది. వాళ్ళకే అనుబీసుగా ఉంది. తనుమాని బిడ్డలిద్దరికీ ఉంచి తను జీవితాలవలెనే నలిగి నలిగి జోలివలె క్రిందకు వ్రేలాడుతూన్న మంచమ్మీద నడుంవాల్చింది. ప్రక్కనే ఉన్న షావుకారుగారింట్లోని పిండివంటల ఘుమఘుమలు ద్రుపద గుడిసెని చుట్టుముట్టాయి. ద్రుపదకి పేగులు మెలికలు తిరిగినట్టయింది. ఆలోచించేకొద్దీ ఆకలిబాధ ఎక్కువౌతోంది.

★ కడియాల జగన్మోహన్ ★



# ఈ రోజు నిర్మాణము

## కార్మిక గృహ సౌకర్యము

హిందూ దేశము నేడు గొప్ప పారిశ్రామిక అభివృద్ధినిజెంద దానికి సంసిద్ధత పొందినది. పారిశ్రామి కోద్ధారకులు కార్మికుల వసతుల కన్నిటికిని తగు అనుకూలములను కలుగజేసి గృహ సౌకర్యములను పొందించుటకు ఏర్పాట్లుజేయ నుండుట సంతోషమైన విషయము. ఆనందదాయకముగను, కుశలముగాను, ఆరోగ్యకరంగాను జీవించ దానికి పరిస్థితులను నిర్మించిన, కార్మికుల ఆరోగ్యమును కార్యశక్తి యును అభివృద్ధిజెంది, హెచ్చుగ వుత్పత్తిని కలుగచేయును.

నిలుకడతనమూ, చౌక ఖరీదు, పొందికానుకూలత, అగ్నిప్రమాదానికి లొంగకపోవుట, పరిశుభ్రత మొదలగు గుణాలవల్ల, కాంక్రీటు, కార్మిక గృహాలను, క్యాంటీనులను, శిశుపోషణశాలలను, ఆస్పత్రులను, ఈత కొలనులను మొదలైన వాటిని నిర్మించుటకు ఆదర్శవంతమైనది.

సిమెంటు కాంక్రీటు వల్ల నిర్మాణమునకు అత్యుత్తమ ఫలితాలను పొందుటకు కాంక్రీటు ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా (199, మౌంటు రోడ్డు, మద్రాసు) వారి పరిభాషకవ్యాపకులు ఉచితసలహా నివ్వగలరు.

**సిమెంటు మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.**

ADARTS CMI. 147 Telugu

అటు గోపీ, చందు లిద్దరూ ఒంటిగంటకు వేటపాలెం చేరుకున్నారు. పన్నెండున్నరకే బస్సులన్నీ వెళ్ళిపోయినై "రెండుమూడు తప్ప! అవి కూడ బయలుదేరబోతున్నాయి పాపం! వాడిన మొఖాలతో కన్నీటితో నుంచున్నారు. ఎవరూ తమవద్ద కొనే పాపాన పోలేదు. మధ్యాహ్నం మూడింటివరకు అక్కడే తిరుగుతో ఆగిపోయారు. అప్పటికి రెండణాలవి మాత్రమే అమ్ముడుపోయినై! చందు చాలా అలసిపోయాడు. కాలిపుళ్ళమీద వాలే ఈగలను వేటాడుతూ కూర్చున్నాడు చందు. గోపీ ఎందుకు అడ్డం నిల్చొని అమ్ముతున్నాడు. మూడుగంటల ప్రాంతాన తల్లి ఆజ్ఞ జ్ఞప్తికొచ్చింది. ఏమీ అమ్ముడూ పోలేదు. ఇంటికి వెళ్ళితే తల్లి చావబాదుతుందని భయం. వెళ్ళక ఇక్కడ చేసేదీ లేదు. ముందు నుయ్యి వెనుక గొయ్యిగా ఉంది. ఆఖరికి గోపీ వెళ్ళేందుకే నిశ్చయించాడు. తమ్ముణ్ణి లేవదీశాడు. కానీ చందు నడువలేని స్థితిలో నున్నాడు. గోపీకి చందు ముఖం చూచేప్పటికి భయం వేసి విచారపడ్డాడు. తమ చుట్టుప్రక్కల నున్న కుర్రాళ్ళందరికంటే ఎక్కువగా కష్టపడతాడని మాత్రం బాగా ఉంది గోపీకి. తమ చిన్నతనంలోనే తమ తల్లి ఇంత పెద్దభారాన్ని వేసింది. చందు ఇంకా చిన్నాడు, అందువల్ల చందు మోయలేక విషమస్థితిలోకి వచ్చాడు. తమ్ముడితో బయలుదేరాడు కొంతవరకూ! చందుకు ఆకలిబాధ ఎక్కువౌతోంది. క్షుద్బాధతో వణికిపోతున్నాడు. దాహమవుతోంది. నడువలేక చందు-"అన్నాయ్! నేను నడువలేను" నీరసంగానూ క్షీణస్వరంతోనూ అంటూ కూలబడ్డాడు. నిజంగా చందు స్థితి చూస్తే అలానే ఉంది. గోపీ ఏమీ మాట్లాడలేకపోయాడు. "అన్నాయ్! మంచినీళ్ళు కావాలి! ఆకలిగా ఉంది! ఇంటివరకూ కూడా రాలేనన్నయ్యా" అని వెనుకనే కూర్చున్న అన్న కళ్ళల్లోకి నిరాశతో చూచాడు. గోపీ మనసు కలవరపడుతోంది. గోపీ హృదయంలో చందు విషమస్థితి ఒక గొడ్డలి పెట్టులా కొడుతోంది. ఎక్కడైనా నీడ దొరికితే తీసుకుపోదామన్న ఆశతో ఆ మైదానమంతా కలియజూచాడు. ఎక్కడా కూడా నీడగాని నీరుగాని దొరక్కపోయేప్పటికి దిగులుపడిపోయాడు. చాలాదూరాన కదనరంగంలో కత్తిపట్టి కదంత్రొక్కిన వీరునిముఖం మాదిరిగా ఎర్రబడిన సూర్యుడు తొట్రుపాటుతో పశ్చిమకొండల ఒడిలో దాగోటానికి పోతున్నాడు. ఏమీ తోచక జంగిడీల రెంటినీ ఒకచోట జేర్చి చందుని కూర్చోబెట్టాడు గోపీ! "అన్నాయ్! ఆకలి" చందు ఆకలిబాధ కోర్వలేక చివరకు అన్నతొడమీద తలవాల్చి పండుకున్నాడా కాలే ఇసుకలోనే! "చందూ! చగోడీ తింటావా?"

చందు ఆఖరిదశలో నున్నాడు. మాట్లాడలేక మాట్లాడలేక "వద్దు...లే...అన్నాయ్...అది...తింటే మంచి...నీళ్ళు...ఎక్కువౌ...తై" అని క్షీణస్వరంతో చందు మూసిన కనురెప్పల్ని తెరిచి జాలిగా నిరాశతో అన్న కండ్లల్లోకి చూస్తూ నెమ్మదిగా అన్నాడు. తమ్ముని ఆఖరిదశ చూచేప్పటికి గోపీ కంగారుతోనూ, ఆదుర్దాతోనూ కూడిన భయస్వరంతో "చందూ? అని పిలిచాడు" కొంతసేపటికి చందు మాట్లాడలేక ఊఁ అని మూల్గాడు. మళ్లీ చందూ! చందూ అని ఆదుర్దాతో అరిచాడు గోపీ. కానీ చందు మరి జవాబీయలేదు. వెన్నంటి తరుముతూన్న "కిరాతుడి బారినుండి మాటుకై వెదకే పక్షి"లా నీటికోసమని గోపీ చుట్టూరా కలియజూచాడు. దూరాన ఎక్కడో నీటిగుంట ఉన్నట్టుగా కన్పించింది. గోపీ ఎక్కడా లేని సంతోషం, సత్తువ తెచ్చుకొని తమ్ముని బ్రతికించుకోనెందుకు విడిచి పరుగెత్తాడు. తుప్పలూ దుబ్బులూ దాటి పరుగెత్తాడు. ఇంకా శక్తికొలది పరుగెత్తాడు. ఇంకా దూరమౌతోందా నీటిగుంట. గోపీకి సొలివచ్చింది. కాళ్లు గజగజ వణకసాగినై! తనకు పూర్వమున్న శక్తిలేదు. కాళ్ళు నిలద్రొక్కుకొని వెనుకవైపు అంతా కలియవెతికాడు. అంతా నిర్మానుష్యంగా ఉంది. ఒకసారి కుప్పలా నేలమీద వాలాడు.

... ... ...

చందు చాలాసేపటివరకూ మూసినకళ్లు తెరువలేదు. అలా ఎంతకాలమున్నాడో కూడా తెలియదు. బరువైన కనురెప్పల్ని పైకెత్తాడు. అన్న కూడా తన దాపులో లేడు. ఎక్కడకు వెళ్లాడో తెలియదు. పక్కకొరిగి చూచాడు. ఎవ్వరూ కన్పించలేదు. భయవిహ్వలుడైపోయాడు. తానేమీ ఎరుగనన్నట్లుగా నిరపరాధిలా నిలబడిన నిర్మలాకాశంగా ఉన్న అనంతాకాశం మాత్రం కన్పించుతోంది. తన అంతిమదశలో అన్నకూడా తనను విడిచిపెట్టిపోయాడని ఏడుస్తూ అశక్తితో

అన్నాయ్...అన్నాయ్ అని కేక వేశాడు. నిర్మానుష్యమైన ఆ మైదానంలో ఎవ్వరూ పలుకలేదు. నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ నక్కల మోతలు రోదనగా వినిపిస్తున్నై. తన ఏడ్పుకి ప్రతిధ్వనిమాత్రం వినిపిస్తోంది అన్నాయ్ అన్నాయ్ అన్న తనమాటల ప్రతిధ్వని ఇంకా తన చెవులలో సుడిగాలుల వలె చుట్టు తిరుగుతున్నై! మంచినీళ్లు అంటూ తన పెదవుల్ని ఆడిస్తూ కన్నీరుగారుస్తూ నిర్మానుష్యమైన ఆ మైదానంలో కలసిపోయాడు.

.... .... ....

ద్రుపద సాయంత్రంవరకూ నిద్రనుంచి లేవనే లేదు. జ్వరం బాగా వచ్చింది. కొడుకులిద్దరూ రానందుకు చాలా తీక్షణంగా ఉంది. కాని సాయంత్రసమయ మయ్యేకొద్దీ సూర్యకిరణాలు తీక్షణత తగ్గిపోతోంది. గాని ద్రుపద హృదయంలో అగ్ని రగిలిపోతోంది. ఇంతవరకూకూడా ఎందుకు రాలేదు వీళ్ళు? నా మాటంటే ఇంత నిర్లక్ష్యమా? రానీ ఒక్కొక్కడినీ చావబాదుతానని అనుకుంటూండగా వాకిట్లో చప్పుడైంది. రానేవచ్చారని తన ఒంట్లోని శక్తినంతట్నీ ఒక్కసారి కాళ్ళల్లోకి కేంద్రీకరించి ఆఖుసారసుకుంటూ మంచి ఉద్రేకంతో లేచింది, బయటికొచ్చి తొంగిచూచింది. దారినేపోతున్న గేదెతప్ప మరే ప్రాణి కన్పించలేదు. ద్రుపదకు పెద్ద అవమానమైంది. వీళ్ళిద్దరూ నా బిడ్డలుగారు. నా బిడ్డలే అయితే నా మాట వినేవారు. అని అనుకుంటూ విరక్తితో మంచమ్మీదకు వెళ్ళిపోయింది. జ్వరబాధతో అలా ఎంతకాలం ఉందోకూడా ఆమెకు తెలియదు. చాలా సేపటికి మామూలు స్థితికి వచ్చి కనువిప్పి చూచేటప్పటికి మిగిలిఉన్న అన్నం కుక్క తింటోంది. ద్రుపద లేవబోయింది. మళ్ళీ చప్పున పడుకుంది. తింటేతిందిలే అని విరక్తితో ఊరుకుంది. ఎదురుగా దూరాన చెట్లసందుల్లోంచి సమరరంగాన శత్రుసంహారంచేసి దేహమంతా రక్తసిక్తమై తన నెలవుకు చేరుకునే సిపాయిలా ఉన్న సూర్యుడు నెమ్మదిగా పశ్చిమకొండల శిబిరాన్ని అందుకున్నాడు. బిడ్డలిద్దరూ రానందుకు కోపంతో తెలియని మూగబాధతో ఏడుస్తోంది. దశరథుడు పుత్రులకోసం శోకించినట్లుగా ద్రుపద* ఆ నిర్మానుష్యమైన ఇంట్లో తన అంతిమ దశలో శోకిస్తోంది. ఆవేదన పడుతోంది. ఆఖరు ఘడియలు సమీపించాయి. ఇంకా రాలేదు. కానీ పాపం కాపుగారింట్లోని పిండివంటల ఘుమఘుమలుమాత్రం ఇంకా వస్తూనే ఉన్నై! ఆఖరిదశలో తన బిడ్డల్ని చూడలేకపోయినా తన జీవితంలో ఎన్నడూ అనుభవించనీ, కనీ, వినీ, ఎరుగనటువంటి ఆ వాసనల్ని కడుపునిండా తనివితీరా పీల్చేందుకు ప్రయత్నిస్తోంది.

... ... ...

గోపీ చాలా సేపటికి లేచాడు. చుట్టూరా పరికించాడు. ప్రొద్దుగ్రుంకింది. వేసవికాలపు వెన్నెల ఆకాశం చాలా ప్రశాంతంగానూ, నిర్మలంగానూ ఉంది: స్వయంవర మహోత్సవానికి దాసదాసీలతో ప్రయాణసన్నాహమై తరలివస్తున్న రాజకుమారుడిలా ఉన్నాడు చంద్రుడు చుక్కల్లో! అక్కడక్కడా దట్టంగా ఉన్న నక్షత్రాలతో మినుకు, మినుకుమంటోంది ఆకాశం. చల్లని గాలివేస్తోంది. తానెందుకిక్కడికి వచ్చిందీకూడా తెలుసుకోలేని స్థితిలో ఉన్నాడు గోపీ. స్థిమితంగా కాసేపు కూర్చొని ఆలోచించాడు. కలయ వెతుకుతున్న కండ్లకు ఎదురుగా స్మశానంలోని ప్రేతాల్లా కనిపిస్తున్నై అక్కడి తుప్పలు. మళ్ళీ తమ్ముడిదగ్గరకు వెళ్ళేందుకు బయలుదేరాడు కాళ్ళీడ్చుకొంటూ. తమ్ముడిని వదలివెళ్ళినచోటిదగ్గరకువచ్చి చూచాడు. కానీ ఏమీ కన్పించలేదక్కడ. తన తమ్ముడి శవాన్ని పీక్కుతిన్న ఒకటి, రెండు నక్కల్నిమాత్రం చూడగలిగాడు. హతాశుడై నిలబడ్డాడు. ఇంటికి వెళ్ళేందుకూడా శక్తిలేదు. నిరాశ, ఆవేదనల్తో ద్యోతకమైన పిచ్చిచూపుల్తో బయలుదేరాడు. ఇల్లంతా నిర్మానుష్యంగానూ; నిశ్శబ్దంగానూ ఉంది. లోపలికి వెళ్ళి తన తల్లికి ముఖమెలా చూపాలా అని ఆలోచిస్తున్నాడు. అంతా అయోమయంగా ఉంది. కొంతసేపు బయట నుంచున్నాడు. ఏమీ శబ్దంలేదు. ఇంట్లోకి తొంగిచూచాడు. గోపీ ముఖం వెంటనే వివర్ణమైపోయింది. తల్లి శవం వాకిట్లోనే కన్పించింది. జ్వరంతో పడిపోయిందని తట్టిచూచాడు. బయటకు ఎంతో కష్టమ్మీద తీసుకొచ్చి తల్లిశవంమీదికి తొంగిచూచాడు. చంద్రుడు నల్లనిమబ్బులచాటునుంచి తప్పుకుపోతున్నాడు. అనంతమైన ఆకాశంక్రింద ఏకాకిగ కేవలం చల్లారిన సంసారాలకు చిహ్నంగా గోపీ నిలబడి దేన్నో వెదుకుతున్నాడు.

---

ఆనందవాతి *